మహా సిటీ
# నమస్తే NRI.నెట్
The Global Digital Telugu News Paper for NRI's
జూన్, 2024 సంపుటి 14, సంచిక 1
www.namastenri.net
North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc

ASBL LOFT
TS RERA: P02400006761




ASBL®
REALTY OF TOMORROW
NRI Realty Meet USA EDITION
31st MAY TO 16th JUNE 2024
NO MORE JUST LOOKING AT ADS!
ASBL HYDERABAD
IS COMING TO THE USA.
GET REALTY INSIGHTS DIRECTLY FROM THE CEO!
FOOD, DRINKS & A LOT OF KNOWLEDGE !
Hyderabad
SANTA CLARA
BELLEVUE
HOUSTON
CARY
FRISCO
AUSTIN
NEW JERSEY
PRE-REGISTRATION MANDATORY!
Scan here to register
AJITESH KORUPOLU
CEO of ASBL

మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

జూన్, 2024 సంపుటి 14 , సంచిక 1

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc



ASBL LOFT

TS RERA: P02400006761

ASBL LOFT

TS RERA: P02400006761




ఎపిలో కూటమికి దక్కిన అధికారం... 9వ పేజీలో...



"ఇండియా కూటమి" నైతిక విజయం 6వ పేజీలో...



సియాటెల్‌లో ఘనంగా జరిగిన టిటిఎ 3రోజుల వేడుకలు... 16వ పేజీలో...



ఆటా కన్వెన్షన్ 2024 ఏర్పాట్లు పూర్తి.... తరలి వస్తున్న అతిరథ మహారథులు 10వ పేజీలో...

www.namastenri.net https://www.facebook.com/namastenri.net https://instagram.com/nrinamaste


NSL INFRATECH
Creating a Better Tomorrow
Hyderabad | Bangalore | Delhi NCR | Chennai
Within reach
of all you need.
Rising above
all you see.
Artist's Impression
The Perfect Location for the Perfect Lifestyle!
Located in the rapidly evolving new IT corridor, tantalizingly close to everything
01 MIN DRIVE TO STADIUM METRO STATION
HYDERABAD METRO RAIL
39 MINS TO HITEC CITY METRO STATION
Entertainment
Healthcare
Schools and Colleges
Retail
Spacious 3 & 4 BHK + Maid Room
Unit Sizes: 2250 - 3300 sft.
₹1.75 CR* onwards
NSL East Luxoria
HIGH-END EXCLUSIVITY
BESIDE CRICKET STADIUM
UPPAL
For Site Visit Call:
+91 96186 06677
ASSOCIATED
*T&C Apply




2 Clubhouses


Air-Conditioned Lobby


Temperature Controlled Indoor Swimming Pool

4 MAJESTIC TOWERS
44 FLOORS

EXCLUSIVE 3 & 4 BHK
COMMUNITY

6 UNITS PER FLOOR
4 CORNER UNITS

2 CLUBHOUSES
80,000 SFT OF AMENITIES

SURROUNDED BY
LUSH GREENERY

XL BALCONY WITH
STADIUM VIEW

Scan to download brochure

Follow us on:

Visit us:
NSL East Luxoria, Plot No. 6, Beside Uppal Cricket Stadium, Uppal, Hyderabad, Telangana - 500039 | www.nslinfratech.com

Website

MEMBER
CREDAI
HYDERABAD

DISCLAIMER: All the images shown are Artist's Impressions. Details provided are meant solely for promotional purpose only and not intended to constitute any offer or solicitation. It has no legal value in any manner. *Only select apartments have the views as mentioned here. *T&C Apply.

## మహా సిటీ

RNI APTEL/2010/34498

Voume:14 June: 2024 Issue:1



Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Associate Editor
**Kalidevi Madhavi**

Executive Editor
Thammineni Mallikarjun

Manager Advertising
Krishna
M Venkat Rao

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44


# కేంద్రం లో ఎన్డీఏ ప్రభుత్వం !



లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డిఎ)పై ప్రజలు వరుసగా మూడోసారి విశ్వాసం వ్యక్తం చేశారని ప్రధాని మోదీ ఇది చారిత్రాత్మక విజయం అన్నారు. మన ఎన్నికల ప్రక్రియను చూసి ప్రజలంతా గర్వపడుతున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించిన అనంతరం దేశ ప్రజలనుద్దేశించి మోదీ మాట్లాడారు. ఈ ఎన్నికల వల్లే మన ప్రజాస్వామ్యం పరిఢ విల్లుతోందన్నారు. "రాష్ట్రాల్లో ఎన్డీయేకు గొప్ప విజయం దక్కింది. 1962 తర్వాత ఏ ప్రభుత్వం కూడా మూడోసారి అధికారంలోకి రాలేదు. సబ్ కా సాథ్.. సబ్‌కా వికాస్.. నినాదంతోనే మేం మూడుసార్లు అధికారంలోకి వచ్చాం. ఒడిశాలో భాజపా ప్రభుత్వం ఏర్పాటవుతుంది. పూరీ జగన్నాథుడి ఆశీర్వాదంతో అక్కడ విజయం దక్కింది. ఏపీ, ఒడిశా రాష్ట్రాల ప్రజలకు శుభాకాంక్షలు. ఏపీలో చంద్రబాబు నేతృత్వంలో గొప్ప గెలుపు సాధించాం. తెలంగాణలో మా సీట్లు రెండింతలు పెరిగాయి. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, ఢిల్లీలో దాదాపు క్లీన్ స్వీప్ చేశాం. దేశంలోని కోట్ల మంది మహిళలు మమ్మల్ని ఆశీర్వదించారు. పేద ప్రజలకు సేవ చేసేందుకు మరింత ఉత్సాహంగా ఉన్నాం. మేం రాకముందు దేశ ప్రజలు నిరాశ, నిస్పృహల్లో ఉన్నారు. 2014కి ముందు అన్ని పేపర్లలో కుంభకోణాలే కనిపించేవి. మా సేవలు చూసే ప్రజలు మూడోసారి పట్టం కట్టారు. ఈసారి మహిళలు భారీగా ఓటింగ్‌లో పాల్గొని గత రికార్డులు తిరగరాశారు. 12 కోట్ల మందికి సురక్షిత తాగునీరు అందించాం. నాలుగు కోట్ల మంది పేదలకు పక్కా ఇళ్లు కట్టించాం. దేశ హితం కోసం నిత్యం ఆలోచిస్తాం... ఆ దిశగా అడుగులు వేస్తాం. మేం చేపట్టిన పనుల వల్ల దేశం ప్రగతిపథంలో పయనిస్తోంది. మీ ఆశీర్వాదమే నిరంతరం పనిచేసేందుకు నాకు ప్రేరణ కలిగిస్తోంది. మీరిచ్చిన స్ఫూర్తితో రోజుకు 18గంటలు పనిచేస్తున్నా. మన ఎన్నికల ప్రక్రియ చూసి ప్రజలంతా గర్వపడుతున్నారు. సార్వత్రిక ఎన్నికలు.. మన ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలు. మన ఎన్నికలను ప్రపంచ దేశాలు ఎంతో ఉత్సాహంతో చూశాయి. ఎన్నికల క్రతువులో పాల్గొన్న ప్రతి ఓటరుకూ అభినందనలు" అని మోదీ తెలిపారు. కేంద్రంలో మూడోసారి ఎన్డీఏ అధికారం చేపట్టబోతుందన్నారు ప్రధాని మోదీ. జమ్మూకశ్మీర్ ఓటర్లు కొత్త చరిత్ర సృష్టించారన్న మోదీ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య విక్టరీ అన్నారు.




# "ఇండియా కూటమి" నైతిక విజయం

ఎన్నికల ఫలితాల వస్తున్న వేళ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ప్రెస్ మీట్ నిర్వహించారు. 232 స్థానాల్లో ఇండియా కూటమి విజయం సాధించిందని ఖర్గే అన్నారు. ఈ ఎన్నికల్లో నైతికంగా ఇండియా కూటమి విజయం సాధించిందని మల్లిఖార్జున ఖర్గే అన్నారు. ఇది ప్రజలు ఇచ్చిన తీర్పు అంటూ.. 2024 ఎన్నికల్లో ఏ పార్టీకి మెజార్టీ రాలేదన్నారు. ప్రస్తుతం భారతదేశ ప్రజలు మోదీని వ్యతిరేకించినట్టు భావిస్తున్నామని ఖర్గే అన్నారు.ఎన్నికల సమయంలో బీజేపీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా విజయం సాధించామన్నారు. ఈ తీర్పు మోదీకి నైతిక ఓటమి అన్నారు. రాహుల్? గాంధీ పోటీ చేసిన రెండు స్థానాల్లో గెలిచారన్న ఆయన... రాహుల్? జోడో యాత్రకు బీజేపీ ఎన్నో అడ్డంకులు సృష్టించిందన్నారు. ప్రజా తీర్పును వినమ్రంగా స్వీకరిస్తున్నామన్నారు. 2024 ఎన్నికలు మోదీ వర్సెస్ ప్రజలు అన్న రీతిలో జరిగాయన్నారు. రాహుల్? యాత్రలు కాంగ్రెస్ పార్టీకి ఎంతో మైలేజ్ తెచ్చాయన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికార గర్వంతో ఎన్నో వ్యవస్థలను ధ్వంసం చేసిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు.








SATTVA
LAKERIDGE
Neopolis, Kokapet
SATTVA
TRUST, IT'S WHAT WE BUILD.
A LANDING WHERE
BIGGEST ASPIRATIONS
TAKE OFF.
TRUSTED
by NRIs
3, 4, 5 BHK
Luxury Residences
2100 - 5500
Sft.
2.4 CR*
onwards
ACT AHEAD +91-73381 77799
Come Ahead
This is not an offer, an invitation to offer and/or commitment of any nature. This contains artistic impressions and stock images for illustrative purpose and no warranty is expressly or impliedly given that the completed development will comply in any degree with such artist's impression as depicted. All specifications of the flat will be as per the final agreement between the parties. Recipients are advised to use their discretion in relying on the information/amenities described/shown therein.
CREDAI
HYDERABAD
A Crisil 'A' STABLE RATED COMPANY
Founding Member IGBC
An ICRA 'A' STABLE RATED COMPANY
ISO 9001, 14001 & 18001 CERTIFIED
RERA Number: P02400006230, P02400006231
Bengaluru I Hyderabad I Mumbai I Pune I Kolkata I Chennai I Goa I Coimbatore
Terms & Conditions Apply




The Future is Neopolis. And, It's Yours.




Uniquely Yours,
Truly Ahead of the Ordinary.

**Exclusive Fern Tower:**

- 5 BHK Residences
- 5123 - 5266 Sft.
- Two Apartments per floor
- Private Elevator
- Centralised AC

- 65,000 Sft. Clubhouse
- 12+ Indoor Amenities
- 25+ Outdoor Amenities
- Double Glazing Glass
- Floor to Ceiling Windows
- IGBC Gold Rated

ACT AHEAD +91-73381 77799

Come Ahead

This is not an offer, an invitation to offer and/or commitment of any nature. This contains artistic impressions and stock images for illustrative purpose and no warranty is expressly or impliedly given that the completed development will comply in any degree with such artist's impression as depicted. All specifications of the flat will be as per the final agreement between the parties. Recipients are advised to use their discretion in relying on the information/amenities described/shown therein.

CREDAI HYDERABAD | A Crisil 'A' STABLE RATED COMPANY Founding Member IGBC | An ICRA 'A' STABLE RATED COMPANY ISO 9001, 14001 & 18001 CERTIFIED | RERA Number: P02400006230, P02400006231
Bengaluru I Hyderabad I Mumbai I Pune I Kolkata I Chennai I Goa I Coimbatore

# ఎపిలో కూటమికి దక్కిన అధికారం...
# వైసిపికి ఘోరపరాజయం





ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోని కూటమి మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంది. కూటమి సునామీలో వైసిపి కొట్టుకుపోయింది. చాలామంది మంత్రులు, ఎమ్మెల్యేలు పరాజయం పాలయ్యారు. తాజా ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు మించి కూటమి విజయాన్ని అందుకుంది. మొత్తం 13 ఉమ్మడి జిల్లాలకుగానూ 8 జిల్లాల్లో కూటమి క్లీన్‌స్వీప్ చేసింది. ఈ ఎనిమిది జిల్లాల్లో 110 సీట్లు ఉండగా.. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి 110 సీట్లలో విజయం సాధించింది. ఉమ్మడి విశాఖ, ప్రకాశం, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాలోని మొత్తం 10 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. ఉమ్మడి విశాఖలో 2, ఉమ్మడి ప్రకాశంలో ఒకటి, ఉమ్మడి కడప జిల్లాలో మూడు, కర్నూలు జిల్లాలో 2, చిత్తూరు జిల్లాలో 2 నియోజకవర్గాల్లో మాత్రమే వైసీపీ విజయం సాధించింది. ఐదు జిల్లాల పరిధిలోని 65 నియోజక వర్గాలకు కేవలం 10 చోట్ల మాత్రమే వైసీపీ విజయం సాధించింది. మిగతా 55 నియోజకవర్గాల్లో టీడీపీ కూటమి విజయం సాధించింది. శ్రీకాకుళం జిల్లాలో పది నియోజకవర్గాలకు 8 నియోజకవర్గాల్లో టీడీపీ పోటీచేయగా అన్ని స్థానాల్లో విజయం



సాధించింది. బీజేపీ, జనసేన చెరో స్థానంలో పోటీచేయగా.. ఆ రెండు చోట్ల బీజేపీ, జనసేన అభ్యర్థులు విజయం సాధించారు. విజయనగరం జిల్లాలో 9 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 8 స్థానాల్లో జనసేన ఒక చోట విజయం సాధించాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 19 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 13, జనసేన ఐదు, బీజేపీ ఒక స్థానంలో విజయం సాధించాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 15 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 9, జనసేన 6 స్థానాల్లో పోటీచేయగా.. ఆ రెండు పార్టీలు పోటీచేసిన అన్ని స్థానాల్లో గెలుపొందారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో 16 నియోజకవర్గాలు ఉండగా.. టీడీపీ 13, బీజేపీ 2, జనసేన ఒక స్థానంలో పోటీచేయగా.. ఆ మూడు పార్టీలు అన్ని స్థానాల్లో విజయం సాధించాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మొత్తం 17 నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 16, జనసేన ఒక నియోజకవర్గంలో పోటీచేయగా.. అన్ని స్థానాల్లో గెలుపొందాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 నియోజకవర్గాలు ఉండగా.. టీడీపీ 13, బీజేపీ ఒకచోట విజయం సాధించాయి. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10 నియోజకవర్గాలు ఉండగా.. అన్ని చోట్ల టీడీపీ అభ్యర్థులు గెలుపొందారు. ఇంత రికార్డు విజయం ఎలా సాధ్యమైంది? అన్న ప్రశ్న వేసుకుంటే.. జిల్లాలకు జిల్లాల చొప్పున కూటమి ఖాతాలో పడటమే దీనికి కారణంగా చెప్పాలి. పాత జిల్లాల (ఉమ్మడి జిల్లాలు) లెక్క చూస్తే.. తాజా విజయం ఎంత పెద్దదన్న విషయం ఇట్టే అర్థమవుతుంది. కూటమి క్లీన్ స్వీప్ చేసిన జిల్లాల విషయానికి వస్తే ఉమ్మడి జిల్లాలు మొత్తం 13 ఉన్నాయి. వాటిల్లో క్లీన్ స్వీప్ చేసిన జిల్లాలు ఆరు. అంటే.. 45 శాతం జిల్లాల్లో వైసీపీ ఖాతా కూడా ఓపెన్ చేయలేని పరిస్థితి. అన్నింటికంటే ఆశ్చర్యకరమైన పరిస్థితి ఏమంటే.. వైసీపీకి పట్టు ఉందని చెప్పే నెల్లూరులోనూ వైసీపీ అభ్యర్థి ఒక్కరు కూడా గెలవకపోవటం చూస్తే చంద్రసేన ఎన్నికల ఊచకోత ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు.

వైసిపి ఘోర పరాజయం ఎంతన్న విషయాన్ని ఉమ్మడి కడప జిల్లాలో వచ్చిన ఫలితం చెప్పేస్తుంది. వైఎస్ కుటుంబానికి ఈ జిల్లా కంచుకోటగా చెబుతారు. అలాంటి ఉమ్మడి కడప జిల్లాలో మొత్తం 10 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉంటే అందులో నాలుగు స్థానాల్లో మాత్రమే వైసీపీ అధిక్యతను ప్రదర్శించింది.. ఆ నాలుగు స్థానాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పోటీ చేసిన పులివెందుల నియోజకవర్గం కూడా ఉంది. కాగా వైసిపి అభ్యర్థులు గెలిచిన నియోజక వర్గాలు ఈ విధంగా ఉన్నాయి. ఉమ్మడి విశాఖలోని



అరకు, పాడేరులో వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని యర్రగొండ పాలెం, ఉమ్మడి కడప జిల్లాలో బద్వేలు, రాజంపేట, పులివెందు లలో మాత్రమే వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని మంత్రాలయం, ఆలేరులో వైసీపీ గెలుపొందింది. చిత్తూరు జిల్లాలోని తంబళపల్లె, పుంగనూరులో మాత్రమే వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. టీడీపీ చరిత్రలోనే అతిపెద్ద విజయంగా పేర్కొనే ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి చెందిన పలువురు నేతలు హ్యాట్రిక్ విజయం సాధించారు. ఈ జాబితాలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, బెందాళం అశోక్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నిమ్మల రామానాయుడు, చినరాజప్ప, అనగాని సత్యప్రసాద్, ఏలూరి సాంబశివరావు, గొట్టిపాటి రవి, గద్దె రామ్మోహన్, నందమూరి బాలకృష్ణ ఉన్నారు. వీరందరూ హ్యాట్రిక్ విజయాన్ని అందుకున్నారు.

### వైయస్ షర్మిల పరాజయం



తాజాగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కడప లోక్‌సభ స్థానం నుంచి బరిలో దిగి.. సోదరుడు వైయస్ అవినాష్ రెడ్డి చేతిలో వైయస్ షర్మిల ఘోర పరాజయం పాలైంది. కన్న తండ్రి వైయస్ రాజశేఖరరెడ్డి ఆహార్యం, హావభావాలతోపాటు ఆయన లక్షణాలను సైతం షర్మిల పుణికి పుచ్చుకున్నారని ఈ సందర్భంగా వారు వివరిస్తున్నారు. 2014 నుంచి 2024 వరకు ఓ దశాబ్దం పాటు వైయస్ షర్మిల జీవితంలో చోటు చేసుకున్న వరుస పరిణామాలను ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకుంటున్నారు. దీంతో వైయస్ షర్మిల పక్క రాష్ట్రం తెలంగాణ వెళ్లి.. వైయస్ఆర్ తెలంగాణ పార్టీ స్థాపించిందని వివరిస్తున్నారు. ఆ క్రమంలో ఆ రాష్ట్రంలో రాజకీయంగా వైయస్ షర్మిల తీవ్ర వ్యతిరేక పరిస్థితులను సైతం ఎదుర్కొన్నారని వైయస్ఆర్ అభిమానులు ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నారు.

### ఇలాంటి ఫలితాన్ని ఊహించలేదు: వైఎస్ జగన్



అన్ని వర్గాల మంచి కోసం ప్రతి అడుగు వేసిన తమ ప్రభుత్వానికి ఇలాంటి ఫలితం వస్తుందని ఊహించనే లేదని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఓటమిపై ఆయన తాడేపల్లిలో మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ఫలితాలు ఆశ్చర్యానికి గురి చేశాయి. యాభై మూడు లక్షల మంది తల్లులకు, మంచి చేసిన పిల్లలకు, వాళ్ల పిల్లలు బాగుండాలని తాపత్రయపడుతూ అడుగులు వేశాం. మరి ఆ అక్కచెల్లెమ్మల ఓట్లు ఏమయ్యాయో తెలియదు. 66 లక్షల మంది అవ్వాతాతలకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్ల విషయంలో మంచి చేశాం. వారి కష్టాన్ని అర్థం చేసుకుంటూ, వారి ఇంటికే ఫించన్ పంపిచే వ్యవస్థను తీసుకొచ్చాం. చాలీచాలని పెన్షన్ల నుంచి ఎంతో మంచి చేస్తూ అడుగులు వేసినా కూడా ఆ అవ్వాతాతలు చూపించిన ఆప్యాయత ఏమైందో కూడా తెలియడం లేదు. ఇలాంటి ఫలితాల్ని ఊహించలేదు. పరిస్థితులు చూస్తుంటే ఆశ్చర్యంగా ఉంది. 54 లక్షల మంది రైతులకు మంచి చేశాం. రైతన్నలకు తోడుగా రైతు భరోసా ఇచ్చాం. కోటి ఐదు లక్షల మందికి సంక్షేమం అందించాం. ఇచ్చిన మాట తప్పకుండా పేదలకు అండగా నిలబడ్డాం. పిల్లలు బాగుండాలని అడుగులు వేశాం. అందరికీ మంచి జరగాలని ఆరాటపడ్డాం. ఆ ఆప్యాయత ఏమైందో అర్థం కావడం లేదు. ఆశ్చర్యంగా ఇలాంటి ఫలితాలు వస్తాయని ఊహించలేదు" అని వైఎస్ జగన్ అన్నారు. సామాజిక న్యాయం చేసి ప్రపంచానికి చూపించాం. మేనిఫెస్టోను పవిత్రంగా భావించాం. చిత్తశుద్ధితో మేనిఫెస్టోను అమలు చేశాం.

# ఆటా కన్వెన్షన్ 2024 ఏర్పాట్లు పూర్తి....తరలి వస్తున్న అతిరథ మహారథులు







అమెరికాలో అయినా, ఇండియాలో అయినా ఎన్నికల తర్వాత అత్యధికంగా తెలుగు వారు మాట్లాడుకునేది అమెరికన్ తెలుగు అసోసియేషన్ వారి 18వ ఆటా కన్వెన్షన్ మరియు యూత్ కాన్ఫరెన్స్ గురించే అని. జూన్ 7 నుండి 9 వరకు అట్లాంటాలో అంగ రంగ వైభవంగా జరగబోతున్న ఈ కన్వెన్షన్ గురించి ఎంతోమంది ఎదురు చూస్తున్నారు.

ఆటా వారు యువత తమకు ఎంత ముఖ్యమో చాలా సార్లు తెలియజేసారు, చేతల్లో చూపిస్తున్నారు కూడా. యువతకు ఉపయోగకరంగా మరియూ సరదాగా సాగే చాలా ఈవెంట్స్ ఉన్నాయి. వారికి ఒక ప్రత్యేక కమిటీ ఉండడం ముదావహం.



వినోద, వివేక, విజ్ఞానాల కలబోతగా ఉండబోతున్న కన్వెన్షన్ గురించి ఎంత సేపైనా మాట్లాడుకోవచ్చు అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఇక విందు సరే సరి, తెలుగు వారి వంటకాలు నోరూరేలా, ఘుమ ఘుమ లాడుతూ చాలానే ఉండబోతున్నాయి. వివిధ రంగాలలో ప్రముఖులకు ఆటా అవార్డులు అందజేయటం ఆనవాయితీగా వస్తోంది. పొద్దు



పోయాక జరిగే మ్యూజికల్ కాన్సర్ట్ లు ఎప్పుడూ ప్రత్యేక ఆకర్షణే. మహిళా సాధికారికత కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విశిష్ట అతిథుల విషయానికి వస్తే, తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రులు శ్రీ. రేవంత్ రెడ్డి, శ్రీ జగన్ మోహన్ రెడ్డిని, ఎంతో మంది ప్రముఖ నటులను, దర్శకులను, సాహితీ వేత్తలను, శాస్త్రజ్ఞులను, వ్యాపారవేత్తలను, న్యాయ కోవిదులను, వివిధ రంగాలలో నిష్ణాతులను ఆటా నాయకత్వం ఆహ్వానించడం జరిగింది. భారత దేశం నుండి ఇప్పటికే విజయ్ దేవరకొండ, జాహ్నవి కపూర్, మెహ్రీన్, శ్రీకాంత్, థమన్, అనూప్ రూబెన్స్, సందీప్ రెడ్డి వంగా, తనికెళ్ళ భరణి వంటి వారు వస్తున్నామని నిర్ధారించారు, ఇంకా తెలంగాణా క్యాబినెట్ మంత్రులు, ఎందరో తెలుగు రాష్ట్రాల రాజకీయ నాయకులు, ఇతర ప్రముఖులు విచ్చేస్తున్నారు. ఇన్ని కార్యక్రమాలు ఒకే చోట జరగడం చిరస్మరణీయం. ఆలస్యం దేనికీ, రండీ కదలి రండి, ఈ అత్యద్భుతాన్ని ఆస్వాదించండి. మరిన్ని వివరములకు %https://ataconference.org%, ఎర్లీ బర్డ్ టికెట్లకు %https://ataconference.org/Registration/Attendee-Registration% ని సందర్శించండి.

జార్జియా కాంగ్రెస్ సెంటర్ ప్రాంగణం చాలా పెద్దది. కన్వెన్షన్ కి 15 నుండి 20 వేల మంది వస్తారని అంచనా, వీళ్ళందరికీ ఈ సెంటర్ చాలా వసతిగా ఉంటుంది. ఆటా ప్రెసిడెంట్ మధు బొమ్మినేని, కన్వీనర్ కిరణ్ పాశం ఆధ్వర్యంలో చాలా టీములు వెళ్లి సదుపాయాలు చూసి వచ్చారు. ఈ సందర్భంగా



ప్రెసిడెంట్ మధు గారు మాట్లాడుతూ, వేల మంది వందల రోజులు ఈ కన్వెన్షన్ కోసం శాయశక్తులా కృషి చేస్తున్నారు, ఇది అభినందనీయం. అందరూ రండి, కన్వెన్షన్ లో పాలు పంచుకోండి అన్నారు. అమెరికా విషయానికి వస్తే, జా2ర్జియా గవర్నర్ శ్రీ. బ్రయాన్ కెంప్ ని ఆహ్వానించారు, ఆయన వీలుంటే తప్పకుండా వస్తాను అన్నారు. అట్లాంటాలోని ఇండియన్ కాన్సులేట్ జనరల్ శ్రీ. రమేష్ బాబు లక్ష్మనన్ను సాదరంగా ఆహ్వానించారు. కన్వీనర్ కిరణ్ గారు మాట్లాడుతూ, కాన్సులేట్ జనరల్ గారు రావడం కార్యక్రమానికి ఎంతో వన్నె తెస్తుందని శ్లాఘించారు. అలానే, లోకల్ లీడర్స్ ఎందరినో పిలిచామనీ, వారందరూ విచ్చేస్తున్నారని సెలవిచ్చారు. కాంగ్రెస్ మెన్ రిచ్ మెకార్మిక్, సెనేటర్ జాన్ ఆసాఫ్, స్టేట్ రెప్రెసెంటేటివ్ టాడ్ జోన్స్, కమీషనర్లు లారా సేమాన్సన్, ఆల్ఫ్రెడ్ జాన్, సిటీ కౌన్సిల్ దిలీప్ తున్కి, బాబ్ ఎర్రమిల్లి, నరేందర్ రెడ్డి, ఇంకా సిటీ మేయర్లు, ఇతర నాయకులను ఆహ్వానించడం, వారు మన్నించడం జరిగింది. కోర్ కమిటీ కోఆర్డినేటర్ శ్రీధర్ తిరుపతి, డైరెక్టర్ అనిల్ బొద్దిరెడ్డి, నేషనల్ కోఆర్డినేటర్ సాయి సూదిని, కో కన్వీనర్ ప్రశాంతి ఆసిరెడ్డి, కో కోఆర్డినేటర్ ప్రశీల్ గూకంటి, కో డైరెక్టర్ శ్రీనివాస్ శ్రీరామ్ పలు కమిటీలను, నాయకులను, వాలంటీర్లను అనుసంధాన పరుస్తూ, ఉత్సాహ పరుస్తూ ముందుకు సాగుతున్నారు. ఆటా ఎగ్జిక్యూటివ్ కమిటీ నుండి ప్రెసిడెంట్ ఎలెక్ట్ జయంత్ చల్లా, పాస్ట్ ప్రెసిడెంట్ భువనేశ్ బూజాల, సెక్రటరీ రామకృష్ణ రెడ్డి ఆల, ట్రెజరర్ సతీష్ రెడ్డి,



జాయింట్ సెక్రటరీ తిరుపతి ఎర్రంరెడ్డి, జాయింట్ ట్రెజరర్ రవీందర్ గూడూరు తో పాటు ఎంతో మంది కృషి చేస్తున్నారు.

**నృత్య పోటీలు**

కన్వెన్షన్ లో భాగంగా పలు నగరాలలో నృత్య పోటీలు నిర్వహించారు. సిరిసిరిమువ్వ సినిమాలోని 'ఝుమ్మంది నాదం సయ్యంది పాదం' పాట స్ఫూర్తితో ఈ పోటీలకు 'సయ్యంది పాదం' అని ఆటా వారు నామకరణం చేశారు. ఎన్నో



సంవత్సరాలుగా అప్రతిహతంగా సాగుతున్న ఈ పోటీలలో గెలిచిన వారికి బహుమతులతో పాటు, తెలుగు గడ్డపై వివిధ వేదికలలో అవకాశాలు కల్పించడం ఆటా వారికే చెల్లింది. ఇలాంటి పోటీలతో పాటు గత 34 సంవత్సరాలుగా తెలుగు వారికి అన్ని విషయాలలో వెన్ను దున్నుగా ఉంటున్న ఆటా వారు శ్లాఘనీయులు. దాదాపు 15 నగరాలలో ఇప్పటికే 4500 మంది హాజరయ్యారు


Awarded As
REAL ESTATE THOUGHT LEADER 2023
TIMES BUSINESS AWARDS HYDERABAD
MAYFAIR SUNRISE ™
TS RERA No: P01100005727
Lr.No. 057119/SKP/LT/U6/HMDA/01102022
Awarded As
BEST LUXURY VILLAS (ONGOING)
TIMES BUSINESS AWARDS HYDERABAD
INVEST SMART, INVEST GREEN.
It's time to elevate your portfolio.
KOLLUR, VELIMELA
63 Acres Project Area
558 Luxury Villas
4 & 5 BHK Villa
G+2 Floors
1 Lakh SQ.FT. Clubhouse
Know More:
+91 7026 300 400
greenmarkdevelopers.com
A Project by
GREENMARK DEVELOPERS
Scan here for Mayfair Sunrise Location

# ఆటా కన్వెన్షన్ 2024 - ఆటా ఆటల పోటీలు



కన్వెన్షన్ అంటే సాంస్కృతిక, నృత్య, సాహిత్య, సంగీత కలాపాలు, కొత్త పరిచయాలు, ప్రముఖ వ్యక్తులు సందడి, మంచి ఆహారం, జ్ఞానాన్ని పెంపొందించే సదస్సుల వంటి ఎన్నో గొప్ప కార్యక్రమాల సమూహాము. ఈ ఆటా (అమెరికన్ తెలుగు అసోసియేషన్) వారు మామూలు వాళ్ళు కాదండోయ్, వాటితో పాటు ఆరోగ్యమే మహా భాగ్యమన్న చందాన, అమెరికాలోని పలు నగరాలలో రాబోయే మెగా 18వ ఆటా కన్వెన్షన్ మరియు యూత్ కాన్ఫరెన్స్లో భాగంగా, ఇటీవల అసాధారణమైన ప్రతిభ, క్రీడాస్ఫూర్తి మరియు సమాజ స్ఫూర్తిని ప్రదర్శించే థ్రిల్లింగ్ స్పోర్ట్స్ ఈవెంట్లను నిర్వహిస్తోంది. పాల్గొన్న వారికి మరియు ప్రేక్షకులకు చిరస్మరణీయమైన క్షణాలను అందిస్తోంది. బ్యాడ్మింటన్, వాలీబాల్, క్యారమ్స్, క్రికెట్, చెస్ వంటి పురుషులు / బాలురు మరియు మహిళలు / బాలికల కోసం చేస్తున్న వివిధ క్రీడలు వైవిధ్యభరితంగా, ఉత్సాహ పూరితంగా సాగడం ఆటా వారి బహుముఖ తత్వాన్ని తెలియజేస్తున్నాయి. కన్వెన్షన్ ఇంకా ఎంతో దూరంలో లేదు, వచ్చే నెల 7 వ తారీఖున మొదలవబోతోంది.

ఆటా స్పోర్ట్స్ టీమ్ నేతృత్వంలో సువానీలోని ఏ బి సి సెంటర్ లో జరిగిన ఆటా బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్ టోర్నమెంట్లో వివిధ విభాగాల్లో దాదాపు 160 రిజిస్ట్రేషన్లు జరిగాయి. ముఖ్యంగా ఇంటర్మీడియట్, ఓపెన్ సెమీఫైనల్స్ మరియు ఫైనల్స్లో పోటీ తీవ్రంగా ఉండటం క్రీడాస్ఫూర్తిని మరింత పెంచింది. షేఖరాగ్ పార్క్లో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ సరే సరి, ఎంతో మంది పాల్గొనడం, మునుపెన్నడూ లేనన్ని జట్లు ముందుకు రావడం వల్ల ప్రేక్షకుల ఆనందానికి కొదవే లేకుండా పోయింది. పలు రాష్ట్రాల నుండి దాదాపు 200 మందికి పైగా పిల్లలు, పెద్దలు దేశవ్యాప్తంగా పాల్గొన్న చదరంగం టోర్నమెంట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇది చెస్ట్రానిక్స్ ద్వారా సులభతరం చేయబడింది. ఆటా కన్వెన్షన్లో భాగంగా చెస్ టోర్నమెంట్ నిర్వహించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఫౌలర్ పార్క్ రెక్ సెంటర్లో జరిగిన ఆటా మహిళల పికిల్ బాల్ టోర్నమెంట్ అన్ని ఈవెంట్లలోకి హైలైట్. నీతూ చౌహాన్ నేతృత్వంలో ఆటా మహిళా స్పోర్ట్స్ టీమ్ నిర్వహించిన ఈ టోర్నమెంట్లో సింగిల్స్ మరియు డబుల్స్ విభాగాలు అన్ని స్కిల్ లెవెల్స్ ప్లేయర్లకు జరిగాయి. ఆటా మహిళల బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విభిన్న నేపథ్యాలు మరియు నైపుణ్య స్థాయిల క్రీడాకారులను ఒకచోట చేర్చింది. ఈ ఈవెంట్ ప్రారంభ మరియు మధ్య స్థాయిలలో సింగిల్స్ మరియు డబుల్స్ విభాగాలను కలిగి ఉంది, పాల్గొన్న వారికి వ్యక్తిగతంగా మరియు జట్టులో భాగంగా పోటీ చేసే అవకాశాన్ని అందించింది. స్పోర్ట్స్ కమిటీ ఛైర్ అనంత్ చిలుకూరి మరియు ఉమెన్స్ స్పోర్ట్స్ ఛైర్ నీతూ మాట్లాడుతూ, మా ఇటీవలి స్పోర్ట్స్ ఈవెంట్ల విజయంతో మేము చాలా ఆనందంగా ఉన్నాము. ఆటగాళ్లు ప్రదర్శించిన ప్రతిభ మరియు క్రీడాస్ఫూర్తి స్థాయి నిజంగా స్ఫూర్తిదాయకంగా ఉంది. ఈ ఈవెంట్లను అద్భుతంగా విజయవంతం చేసినందుకు క్రీడాకారులు, నిర్వాహకులు, వాలంటీర్లు మరియు స్పాన్సర్లతో సహా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ మేము మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము, ఇంకా మరిన్ని జరగబోతున్నాయి అని తెలిపారు. ఇలాంటి పోటీలు ఇంత పెద్ద తరహాలో జరగాలంటే, స్పోర్ట్స్ కమిటీలు, రీజనల్ కోఆర్డినేటర్లు అనంత్ చిలుకూరి, నీతూ చౌహాన్, శ్రీకాంత్ పాప, వెంకట్ రోహిత్, రంజిత్ చెన్నాడి, హరికృష్ణ సికాకొల్లి, సుభాష్ ఆర్ రెడ్డి, , శ్రీనివాస్ పసుపులేటి, సతీష్ రెడ్డి అవుతు, దివ్య నెట్టం, సరిత చెక్కిల, వాసవి చిత్తలూరి వంటి ఎంతో మంది అంకితభావం మరియు కృషి వల్లే సాధ్యమైంది. ఖచ్చితమైన ప్రణాళిక మరియు పకడ్బందీగా అమలు చేయడం వల్ల అందరికీ గొప్ప అనుభూతిని మిగులుస్తోంది. ఆటా కాన్ఫరెన్స్ బృందం భవిష్యత్తులో మరింత ఆకర్షణీయమైన మరియు పోటీతత్వ స్పోర్ట్స్ ఈవెంట్లను నిర్వహించడం, సంఘంలో స్నేహపూర్వక మరియు ఆరోగ్యకరమైన పోటీని పెంపొందించడం కోసం ఎల్లప్పుడూ పరితపిస్తూ ఉంటుంది. బహుమతుల పంపిణీ కన్వెన్షన్ లో విచ్చేసిన ప్రముఖుల సమక్షంలో, భారీ జనసందోహం ముందు జరగబోతున్నది. అలానే, ఆటా వారు అందరికీ స్నాక్స్, బెవరేజెస్ మరియు భోజనం అందించారు. అందరూ తప్పకుండా రండి, కలిసి మెలిసి మన ఆటా కన్వెన్షన్ ని ఆడుతూ, పాడుతూ జరుపుకుందాం.



# సాహిత్యం, కళల పాత్ర: నాడు-నేడు సదస్సు విజయవంతం







తానా సాహిత్య విభాగం 'తానా ప్రపంచ సాహిత్య వేదిక' నాల్గవ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా "ప్రజాభ్యుదయంలో సాహిత్యం, కళల పాత్ర: నాడు-నేడు" సదస్సు ఘనంగా జరిగింది. ప్రతి నెలా చివరి ఆదివారం అంతర్జాలం వేదిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య డా.కె.పద్మరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని తమ విశ్వవిద్యాలయంలో తెలుగు భాష, సాహిత్య వికాసాల కోసం జరుగుతున్న కృషిని సోదాహరణంగా వివరించారు. తానా పూర్వాధ్యక్షులు జయశేఖర్ తాళ్ళూరి, అంజయ్యచౌదరి లావు, ప్రస్తుత అధ్యక్షులు నిరంజన్ శృంగవరపు, ఉత్తరాధ్యక్షులు డా.నరేన్ కొడాలి, సాహిత్యవేదిక సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్ సాహిత్యవేదిక నాల్గవ వార్షికోత్సవం జరుపుకోవడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సాహితీ ప్రయాణంలో సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డా. ప్రసాద్. తోటకూర మాట్లాడుతూ "ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వేర్వేరు సమస్యలుండేవి. ఆంధ్రప్రదేశ్లో ఆనాడు సామాజిక రుగ్మతలను రూపుమాపడానికి వరకట్నం, మధు సేవ, చింతామణి, రక్త కన్నీరు, మా భూమి, పాలేరు లాంటి నాటకాలు ఎంతో ఉపయుక్తమయ్యాయి. ప్రజా నాట్యమండలి, జననాట్య మండలి లాంటి సంస్థల ప్రభావం ఎక్కువగా ఉండేది. తెలంగాణ ప్రాంతంలో భూస్వాములు, పెత్తందార్ల దౌర్జ న్యాలకు వ్యతిరేకంగా ఓవైపు కమ్యూనిస్టులు పోరాటం సాగిస్తుంటే.. తెలంగాణ ప్రాంతంలో నిజాం నిరంకుశ పాలనకు, రజాకార్ల దురాగతాలకు వ్యతిరేకంగా ఉద్యమ గీతాలు, కళాకారుల ఆట పాటలు ప్రజా చైతన్యాన్ని తీసుకు వచ్చాయి" అని అన్నారు. విశిష్టఅతిథులుగా పాల్గొన్న ప్రజా కవి, తెలంగాణ రాష్ట్ర శాసనమండలి సభ్యులు డా. గోరటి వెంకన్న, ప్రముఖ సినీగీత రచయిత డా. సుద్దాల అశోక్ తేజ, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత డా. అందెశ్రీ, సినీగీత రచయిత మిట్టపల్లి సురేందర్, కళాభిమాని డా. శ్రీనివాసరెడ్డి ఆళ్ళ, ప్రముఖ కవి గొడిశాల జయరాజు, గద్దర్ కుమార్తె డా. వెన్నెల గద్దర్, అరుణోదయ కళాకారిణి బంద్రు విమలక్క, బుర్రకథ కళాకారులు పద్మశ్రీ నాజర్ కుమారులు షేక్ బాబుజి (బుర్రకథ), ఏర్పుల భాస్కర్ (బైండ్ల గానం), డా. రవికుమార్ చౌదరపల్లి (ఒగ్గుకథ), పాతూరి కొండల్ రెడ్డి (యక్షగానం), దామోదర గణపతిరావు (జానపదగానం), చాట్రగడ్డ శ్రీనివాసుడు (దప్పువిన్యాసం) తదితరులు ఈ సదస్సులో పాల్గొని ఎన్నో ఉదాహరణలతో చేసిన ఆసక్తికర ప్రసంగాలు, కళావిన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి.


thetrilight.com
HMDA No.: 250821/SKP/PLG/HMDA/2021
RERA No.: P02400005390
THE TRILIGHT
BEYOND EXPERIENCE
ARTIST'S IMPRESSION
Infinity Pool at Level 47
TOWER 2 VEGA 46 FLOORS
5,777 Sq. ft
2 FLATS PER FLOOR
ONE OF A KIND LUXURY HOMES
AT KOKAPET, HYDERABAD
Mono Tower | 4 BHK | Private Lift
tadglobal.in
3 CLUBHOUSES AT 3 DIFFERENT LEVELS - 1 LAKH SQ.FT.
THE WHITE GLOVES
GROUND - 6TH FLOOR
UP & ABOVE
14TH - 16TH FLOOR
THOUSANDS OF STARS
47TH - 48TH FLOOR
Also Available In
2,888 Sq. Ft. to 4,777 Sq. Ft. | Limited Edition : 10,111 Sq. Ft. & 11,333 Sq. Ft. - Level 38th-56th
Experience Center : Plot 1, Golden Mile, Kokapet, Hyderabad - 500 075, Telangana
Corporate Office : 1st Floor, K.V. Towers, Jubilee Enclave, Hitech City, Hyderabad - 500 081, Telangana
+91 63 09 03 03 03
info@thetrilight.com
Follow us on: /thetrilight
A PROJECT BY
Dé BLUE OAK CONSTRUCTIONS
MANGATRAM DEVELOPERS
TATA PROJECTS P.M.C
Disclaimer: This is purely a conceptual presentation and not a legal offering. The promoters reserve the right to make the changes in design, elevations, specifications, sizes and plans as deemed fit.

# వాసవి క్లబ్ మెర్లయిన్ సింగపూర్ ఆధ్వర్యంలో . . . వైభవంగా వాసవీజయంతి పూజా కార్యక్రమాలు



వాసవి క్లబ్ మెర్లయిన్ సింగపూర్ ( వీసీఎమ్ఎస్) వారి ఆధ్వర్యంలో, వాసవి జయంతి పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. మే 18న శ్రీ మారియమ్మన్ దేవాలయంలో జరిగిన వేడుకల్లో 400 మందికి పైగా ఆర్యవైశ్యులు పాల్గొని భక్తితో పూజలు చేశారు ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతి కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. సింగపూర్ తెలుగు సమాజం మాజీ అధ్యక్షులు రంగా రవికుమార్, కర్నాటీ శేష, వీసీఎంఎస్ ప్రతినిధి బృందం మురళి కృష్ణ, సుమన్ రాయల, ముక్క కిషోర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎండ్‌మెంట్ బోర్డుకు చెందిన బొబ్బ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. చిన్నారి కరె సాయి కౌశల్ గుప్త గణపతి ప్రార్థనతో సాంస్కృతిక కార్యక్రమాలు మొదలయ్యాయి. మౌల్య కిశోర్ శెట్టి, మేదం సిద్ధిశ్రీ ముక్తిధ, నంబూరి ఉమా మోనిష, చిన్ని హిష్మిత, చైతన్య నంబూరి శాస్త్రీయ నృత్యం చేశారు. తోటంశెట్టి నంద సాయి వేణుగానం, కొణిజేటి వెంకట ఇషాన్ కృష్ణ గానం అలరించాయి. కర్లపాటి శిల్ప, నేరెళ్ల నిరంజన, నూలు అర్పిత సాయి కీర్తన, నామ రామాయణాన్ని పారాయణం చేసి ప్రేక్షకులను భక్తి పారవశ్యంలో ముంచెత్తారు. రామాయణం ఇతివృత్తంగా కిషోర్ కుమార్ శెట్టి ఆధ్వర్యంలో ప్రదర్శించిన సంక్షిప్త నాటకాలు పతనమవుతున్న మానవ విలువలను తెలియజేశాయి. గాదంశెట్టి నాగ సింధు నేతృత్వంలో 28 మంది ఆర్యవైశ్య మహిళలు చేసిన కోలాట నృత్య ప్రదర్శన చూపరులను విశేషంగా ఆకర్షించింది. ఫణీష్ ఆత్కురి, వాసవి కన్యాకా పరమేశ్వరి తమ వ్యాఖ్యానంతో కార్యక్రమాన్ని రక్తి కట్టించారు.

సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం వాసవి మాతకు కుంకుమార్చన చేశారు. అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక అలంకరణతో సేవించుకున్నారు. అనంతరం జరిగిన రథ యాత్రలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న వాసవి జయంతి వేడుకలతో పాటు, వివిధ కార్యక్రమాలకు తనవంతు కృషి చేస్తున్న కార్యనిర్వాహక బృంద సభ్యుడు ముక్క కిషోర్‌ని కమిటి సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమం వైభవంగా జరగడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ వీసీఎంఎస్ అధ్యక్షులు మురళీ కృతజ్ఞతలు తెలిపారు



# ఛార్లెట్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి ఉత్సవాలు

మహానటుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, అభిమానుల ఆరాధ్యరాముడు శ్రీ నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలను ఛార్లెట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ అభిమానులు, తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు పలువురు హాజరై ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయంకోసం ఛార్లెట్ నుంచి ఎంతోమంది ఎన్నారైలు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్ళి వారివారి నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ తరపున ప్రచారం చేసి వచ్చారు. వారంతా తమ అనుభవాలను వచ్చినవారితో పంచుకున్నారు.

ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రగతి సాధించగలదని వారు తెలియజేశారు.




# బే ఏరియాలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి ఉత్సవాలు

మహానటుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, అభిమానుల ఆరాధ్యరాముడు శ్రీ నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలను ఛార్లెట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ అభిమానులు, తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు పలువురు హాజరై ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయంకోసం ఛార్లెట్ నుంచి ఎంతోమంది ఎన్నారైలు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్ళి వారివారి నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ తరపున ప్రచారం చేసి వచ్చారు. వారంతా తమ అనుభవాలను వచ్చినవారితో పంచుకున్నారు.

ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రగతి సాధించగలదని వారు తెలియజేశారు.

# వాషింగ్టన్ డీసీలో ఎన్టీఆర్ జయంతి ఉత్సవాలు



అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీలో నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన పాటించిన ఉన్నత ప్రమాణాలను, అందించిన స్ఫూర్తిని పలువురు వక్తలు కొనియాడారు. ఎన్నారై తెలుగుదేశం విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సతీష్ వేమన, చింతలపూడి నియోజకవర్గం కూటమి టీడీపీ అభ్యర్థి సొంగ రోషన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సతీష్ వేమన మాట్లాడుతూ ఎన్టీఆర్ కీర్తి అజరామరమని అన్నారు. ఆయన క్రమశిక్షణ, ఎంచుకున్న సినీ, రాజకీయ రంగం పట్ల అంకితభావం, విప్లవాత్మక నిర్ణయాలు నేటి తరానికి ఆదర్శమన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో తెలుగుదేశం తిరిగి అధికారంలోకి వస్తుందన్నారు.


From the House of RADHEY Group
HYDERABAD'S FIRST KID-VENTURE HOMES
RADHEY skye
2, 3 & 3.5 BHKs
With 1,50,000 Sft Stilt - Amenities
10 Acres
7 Towers
1419 Units
1325 to 2610 Sft
9513 08 08 08
WHERE THE LUXURIOUS MELODY OF LIFE BEGINS
RAAGA
4 & 5 BHK Signature Villas
With 50,000 Sft Luxurious Clubhouse
100
28 Acres
292 Villas
220-800 Sqyds
3756 to 6500 Sft
9100 76 76 76
RADHEY GROUP BUILT ON TRUST
Email: info@radheyconstructions.com
Office Address: Radhey Constructions India Pvt Ltd
Building No. 29, Jayabheri Pine Valley, Near Care Hospital,
Gachibowli, Hyderabad, Telangana 500032.
VELIMELA, KOLLUR

# సియాటెల్‌లో ఘనంగా జరిగిన టిటిఎ 3రోజుల వేడుకలు

## 13వేలమందికిపైగా హాజరు, కనువిందు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రముఖుల ప్రసంగాలు...సన్మానాలు, సత్కారాలు



సియాటెల్ నగరం తెలుగు వైభవంతో పులకించిపోయింది. తెలంగాణ అమెరికా తెలుగు సంఘం అంగరంగ వైభవంగా నిర్వహించిన 3 రోజుల మెగా కన్వెన్షన్ అనేక మరపురాని మధు-రస్మృతులను మిగిల్చి అందరినీ సంతోషపరిచింది. మూడు రోజుల టిటిఎ మెగా కన్వెన్షన్ మే 24 శుక్రవారం రోజున ఘనంగా మొదలైంది. కన్వెన్షన్ మొదటిరోజు బాంక్వెట్ డిన్నర్ విజయవంతంగా ముగిసింది. అమెరికా నలుమూలల నుండి టిటిఎ నాయకులు, సభ్యులు, ప్రవాస తెలుగువారు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అందరి అంచనా లను దాటి ఎంతోమంది రావడం నిర్వాహకులకు టిటిఎ అధినేతలకు సంతోషాన్ని కలిగించింది. టిటిఎ నాయకుల ఏవీలు ప్రదర్శించి, వేదిక మీదకు వారిని ఆహ్వానించారు. ఇండియా నుంచి విచ్చేసిన అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని షురూ చేశారు. అనంతరం కన్వెన్షన్ సావనీర్‌ను ఆవిష్కరించారు. ఇండియా నుంచి వచ్చిన వారిలో తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ మంత్రి మల్లారెడ్డి, శాసన మండలి సభ్యులు మదన్మోహనరావు, యాంకర్ సుమ తదితరులులు ఉన్నారు. భోజనాల ఏర్పాట్లు బాగా చేయడంతో అందరూ సంతృప్తిగా భోజనం చేశారు.

వ్యాపార, ఆరోగ్య, క్రీడలు, సామాజికసేవ, టెక్నాలజీ వంటి వివిధ రంగాలలో సేవలందించిన నిష్ణాతులను సన్మానించారు.

మధ్యమధ్యలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు మెడ్లి డాన్సులు చూడచక్కగా ఉన్నాయి. మెగా కన్వెన్షన్ కి 10 వేల డాలర్లు డొనేట్ చేసిన డోనార్స్ ని, ఇతర జాతీయ తెలుగు సంఘాల నేతలను శాలువా, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. ఈ మొత్తం బాంక్వెట్ డిన్నర్ కి మూల స్తంభాలైన బాంక్వెట్ కమిటీని వేదిక మీదకు ఆహ్వానించి అభినందించారు. తానా,నాటా, ఆటా నాయకులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. టాలీవుడ్ సెలెబ్రిటీస్‌తో యూత్ కోసం ప్రత్యేకంగా నిర్వహించిన క్రూయిజ్ పార్టీకి చక్కని స్పందన వచ్చింది. వివిధ ఎంటర్టైన్మెంట్ కార్యక్రమాలతోపాటు డిన్నర్, డ్రింక్స్, డీజే, మోడల్స్, హెయిర్ మేకప్ ఆర్టిస్ట్స్, ఫన్ యాక్టివిటీస్ తో కుర్రకారు ఉర్రూతలూగారు. టాలీవుడ్ హీరోయిన్ మెహ్రీన్, యాంకర్ రవి, బిగ్ బాస్ విజేత కౌశల్ తదితరులు యూత్ ని అలరించారు.





టిటిఎ మెగా కన్వెన్షన్ సియాటెల్ కన్వెన్షన్ సెంటర్‌లో 2వ రోజు కూడా వివిధ కార్యక్రమాలను వైభవంగా జరిపారు. ఉదయాన్నే భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తూ నిర్వహించిన ఇండియా డే పెరేడ్ భిన్నత్వంలో ఏకత్వాన్ని తెలియపరిచింది. బోనాలు, బతుకమ్మ, పోతురాజు తో మహిళలు, నాయకులు ఊరేగింపుగా కన్వెన్షన్ వేదిక వద్దకు విచ్చేశారు. గణపతిని స్మరించుకుంటూ క్లాసికల్ డాన్స్ ప్రదర్శనతో వేదికపై రెండో రోజు కార్యక్రమాలను ప్రారంభిం చారు. గౌరవంగా నుంచొని అమెరికా, భారతదేశం జాతీయ గీతాలతోపాటు, తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. స్థానిక కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమా లను జరిపారు. సినీపాటల నృత్యాలు, ఇతర కార్యక్రమాలు అందరినీ అలరించాయి. వ్యాఖ్యాతలు రవి, దీప్తి కార్యవర్గాన్ని వేదిక పైకి ఆహ్వానించి టిటిఎ ప్రస్థానంపై వీడియో ప్రదర్శించారు. తర్వాత తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రస్తుత శాసన సభ్యులు మల్లారెడ్డి చామకూర సమక్షంలో జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వంశీరెడ్డి కంచరకుంట్ల, వ్యవస్థాపకులు డా. పైళ్ల మల్లారెడ్డి, అడ్వైజరీ కౌన్సిల్ ఛైర్ డా. విజయపాల్ రెడ్డి, కోఛైర్ డా. మోహన్ రెడ్డి పటలోళ్ళ, సభ్యులు భరత్ రెడ్డి మాదాడి ఆహ్వానితులను ఉద్దేశించి ప్రసంగించారు. మాజీ మంత్రి మరియు ప్రస్తుత శాసన సభ్యులు మల్లారెడ్డి చామకూర, పాలు అమ్ముకున్న, పూలు అమ్ముకున్న, ఇంతటి స్థాయికి వచ్చా అంటూ, ఇన్స్పైరింగ్‌గా చేసిన మాస్ స్పీచ్ అందరిని ఆకట్టుకుంది. ఫ్యాషన్ షో, బిజినెస్ సెమినార్, పెళ్ళి పరిచయ వేదిక, సిఎంఇ కార్యక్రమాలు కూడా జరిగాయి. బ్యూటిపేజియంట్ ఫైనల్ పోటీలు జరిగాయి. సాహిత్య కార్యక్రమాల్లో భాగంగా అష్టావధాన కార్యక్రమం జరిగింది. టెక్నాలజీకి సంబంధించి కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు. యూత్ కోసం కూడా పలు కార్యక్రమాలను నిర్వహించారు. యూత్ టాలెంట్ షో, ఎఐ కార్యక్రమాలు, స్టార్టప్ కార్యక్రమాలు యూత్‌కు ఉపయోగపడేలా నిర్వహించారు. ఇలా ఎన్నో కార్యక్రమాలు 2వ రోజున జరిగాయి.

అలాగే తెలంగాణ రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, జడ్చర్ల ఎమ్మెల్యే అమృత్ రెడ్డి ప్రసంగించారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తిరుపతి నుండి తెచ్చిన శాలువాలతో తెలంగాణ ప్రభుత్వం తరపున అంటూ టిటిఎ నాయకులను సన్మానించారు. అలాగే టాలీవుడ్ హీరోయిన్స్ శ్రీలీల, మెహ్రీన్ లను వేదిపై ఆహ్వానించి, ప్రసంగాల అనంతరం సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీలీల కుర్చీ మడతపెట్టి సాంగ్ కి డాన్స్ చేసి అలరించారు.

ఈ మహాసభల్లో భాగంగా మహాసభల ప్రత్యేక సావనీర్‌ను టిటిఎ ప్రముఖులు ఆవిష్కరించారు. టిటిఎ వ్యవస్థాపకులు పైళ్ళ మల్లారెడ్డి, ప్రెసిడెంట్ వంశీ రెడ్డి, విజయ్ పాల్ రెడ్డి, మోహన్ రెడ్డి పాటలోళ్ల, భరత్ రెడ్డి మాదాడి, కన్వీనర్ చంద్రశేఖర్ శ్రీరామోజు, ప్రెసిడెంట్ ఎలక్ట్ నవీన్ రెడ్డి మలిపెద్ది, కన్వెన్షన్ కో ఆర్డినేటర్ మాణిక్యం తుక్కారపు, సావనీర్ కమిటీ ఛైర్ శ్రీనివాస్ గూడురు, ఆ కమిటీ సభ్యులు, ఇతర టీటిఎ ప్రముఖులు వేదికపై వచ్చారు. ఈ సందర్భంగా సావనీర్‌ను అందరి సమక్షంలో ఆవిష్కరించారు. సావనీర్ కమిటీ అడ్వయిజర్ సుధాకర్ ఉప్పల, కమిటీ ఛైర్ శ్రీనివాస్ గూడురును ఘనంగా సత్కరించారు.



# మేరీల్యాండ్‌లో ఘనంగా అంతర్జాతీయ మాతృదినోత్సవ వేడుకలు



అమెరికాలోని వాషింగ్టన్ డీసీ మేరీల్యాండ్ ఏరియాలోని ఫ్రెడెరిక్స్ లోని ఉన్న ఓక్డేల్ మిడిల్ స్కూల్లో ఉమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు సంఘం (WETA) ఆధ్వర్యంలో 18వ అంతర్జాతీయ మాతృదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మేరీల్యాండ్ సిటి కౌన్సిల్ సభ్యురాలు రెనీ నాప్, మేరీల్యాండ్ ప్రభుత్వ ప్రతినిధి వైసీలా బ్రావోలు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సంస్థ వ్యవస్థాపకురాలు ఝాన్సీరెడ్డి, అధ్యక్షురాలు శైలజ కల్లూరి, %ఔజుూూ% మేరీల్యాండ్ నుండి ప్రీతిరెడ్డి, టెక్సస్ నుండి ప్రతిమరెడ్డి, కల్చరల్ చైర్ చైతన్య పోలోజు, రీజినల్ కోఆర్డినేటర్ స్వరూప సింగరాజు, మీడియా చైర్ సుగుణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. శ్రావ్య మానస వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

జీవితంలోని అన్ని కష్టాల నుండి మనల్ని కాపాడే రక్షణ కవచం లాంటిది తల్లి అని ఝాన్సీరెడ్డి అన్నారు. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను %ఔజుూూ% ఆధ్వర్యంలో పెంపొందిస్తామని తెలిపారు. వక్తలు మాట్లాడుతూ అమ్మ అనే పదంలో షరతులు లేని కరుణ, ప్రేమ, ధైర్యం, దయ ఇమిడి ఉంటాయని, సమాజంలో మహిళల పాత్రపై స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు చేశారు. అనంతరం రెనీ నాప్, వైసీలా బ్రావోలకు సేవా పురస్కారాలు అందించారు. స్థానిక నృత్య, సంగీత పాఠశాలల విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. బహుమతులను ప్రదానం చేశారు. గాయనీ అంజనా సౌమ్య పాటలతో ప్రేక్షకులను అలరించారు.

వైభవంగా మదర్స్‌డే వేడుకల్ని నిర్వహించినందుకు ప్రెసిడెంట్ శైలజ కల్లూరి, లోకల్ వేట బృందం మేరీల్యాండ్ వేట-బీవోడీ ప్రీతిరెడ్డి, టెక్సాస్ బీవోడీ ప్రతిమ రెడ్డి, డీఎంవీ కల్చరల్ చైర్ చైతన్య పోలోజు, రీజనల్ కో ఆర్డినేటర్ స్వరూప సింగరాజు, మీడియా చైర్ సుగుణ రెడ్డి, వాలంటీర్స్ గురుచరణ్ చిట్నా, మోహన్ పులిచర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్థానిక స్పాన్సర్లు భాస్కర్ గంటి, అరుణ్ ఎరువ, చంద్రలకు మెమెంటోలను బహుకరిస్తూ వారి సహాయ సహకారాలను కొనియాడారు. ఈసారి పెద్ద ఎత్తున హైస్కూల్, యువ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని ఈ వేడుక దిగ్విజయానికి దోహదపడ్డారు.

# సింగపూర్ నూతన ప్రధానిగా లారెన్స్ వాంగ్ ప్రమాణస్వీకారం



సింగపూర్ నాలుగో ప్రధానిగా ఆర్థికవేత్త లారెన్స్ వాంగ్ ప్రమాణస్వీకారం చేశారు. ఆయనకు ముందు రెండు దశాబ్దాలపాటు లీ సీన్ లూంగ్ ప్రధానిగా వ్యవహరించగా, వాంగ్ ఉప ప్రధానిగా బాధ్యతలు నిర్వహించారు. వీళ్లిద్దరూ పాలక పీపుల్స్ యాక్షన్ పార్టీకి చెందిన నాయకులే. వాంగ్ ప్రధాని పదవితోపాటు ఆర్థిక మంత్రి పదవిని కూడా నిర్వహిస్తారు. దేశాధ్యక్షుడు ధర్మన్ షణ్ముగరత్నం వాంగ్‌తో ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయించారు. అయితే లూంగ్ ప్రభుత్వంలోని మంత్రులు అందరూ వాంగ్ సర్కారులోనూ అవే పదవులను చేపట్టనున్నారు. 2025 నవంబర్‌లో సింగపూర్ పార్లమెంటు ఎన్నికలు జరిగిన తరువాతే మంత్రివర్గంలో మార్పులు చేయనున్నారు



# అంజయ్య చౌదరి లావును సత్కరించిన యూఏఈ తెలుగు అసోసియేషన్

తానా మాజీ అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావుతో యూఏఈ తెలుగు అసోసియేషన్ కార్యనిర్వాహక సభ్యులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దుబాయ్‌లోని ఇండియన్ క్లబ్‌లో ఈ సమావేశం జరిగింది. ఒకటిన్నర దశాబ్ద కాలంలో తానాలో వివిధ కీలక పదవులు నిర్వహించి విశేష సేవలందించిన అంజయ్య చౌదరి.. ఆ సంస్థ తెలుగు వారికి అందిస్తున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు. తానా సుదీర్ఘ కాలం సేవలందించేందుకు ప్రధాన కారణం సంస్థాగత నిర్మాణమేనని చెప్పారు. వివిధ విభాగాల రూపకల్పన, కార్యక్రమాల నిర్వహణా విధానాలు, బోర్డు, ఎగ్జిక్యూటివ్ కమిటీల పరస్పర సహకారం, నిధుల సేకరణ వంటి అనేక అంశాలపై అంజయ్య చౌదరి సుదీర్ఘంగా వివరించారు.

తెలుగు అసోసియేషన్- యూఏఈ ప్రస్తుత, పూర్వ కార్యనిర్వాహక సభ్యులు తాము చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. అసోసియేషన్ ఆవిర్భావం నుంచి నేటి వరకు నిర్వహించిన సాంస్కృతిక, సామాజిక, సేవా కార్యక్రమాలను చెప్పారు. ప్రారంభించిన కొద్ది సంవత్సరాల్లోనే ఇన్ని మంచి కార్యక్రమాలు చేపట్టడంపై అంజయ్య చౌదరి అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో ఇలాంటివి చేయాలని.. తెలుగువారికి సేవలందించాలని సూచిస్తూ తానా తరఫున వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి చొరవ తీసుకున్న యూఏఈ తెలుగు అసోసియేషన్‌ను అభినందించారు. ఇటువంటివి ముందు కూడా చేపట్టాలని.. తద్వారా తానా, ప్రపంచం నలుమూలలా ఉన్న తెలుగు సంఘాలు పరస్పర సహకారాలు ఇచ్చిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. దీంతో తెలుగువారికి మరింత సేవా కార్యక్రమాలు చేసే అవకాశం లభిస్తుందన్నారు. అంజయ్య చౌదరి లావు, తానా, ఇతర తెలుగు సంఘాలు అమెరికాలోని తెలుగువారికి అందిస్తున్న సేవా కార్యక్రమాలు తమకు ఎంతో స్ఫూర్తిదాయకమని యూఏఈ తెలుగు అసోసియేషన్ సభ్యులు అన్నారు. అనంతరం అంజయ్య చౌదరిని ఘనంగా సత్కరించారు.

# కేన్స్ లో సంచలనం...భారతీయ నటికి ఉత్తమ హీరోయిన్ అవార్డు



ఫ్రాన్స్‌లో జరుగుతున్న 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో కోల్‌కతాకు చెందిన అనసూయ సేన్ గుప్తా ఉత్తమ నటిగా పురస్కారాన్ని గెలుపొంది సంచలనం సృష్టించింది. ది షేమ్‌లెస్ చిత్రానికిగాను ఆమె ఈ అవార్డు అందుకుం ది. ప్రతిష్టాత్మక కేన్స్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో బెస్ట్ యాక్ట్రెస్ అవార్డు అందుకున్న తొలి భారతీయ మహిళగా అనసూయ రికార్డు సృష్టించింది. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ముఖ్యమైన అన్‌సర్టెయిన్ రిగార్డ్ విభాగంలో ఆమె ఈ పురస్కారాన్ని దక్కించుకుంది.

ది షేమ్‌లెస్ చిత్రాన్ని బల్గేరియన్ దర్శకుడు కాన్‌స్టాంటిన్ బొజనోవ్ తెరకెక్కించాడు. ఈ సినిమాలో రేణుక అనే వేశ్య పాత్రలో నటించింది అనసూయ. ఓ పోలీసును చంపి ఢిల్లీ వేశ్య వాటిక నుంచి పారిపోయిన రేణుక సెక్స్ వర్కర్ల కమ్యూనిటీలో ఆశ్రయం పొందుతుంది. అక్కడ పరిచయమైన ఓ అమ్మాయితో ఆమె ప్రయాణం ఎలా సాగిందన్నదే ఈ చిత్ర కథ. అనసూయ సేన్‌గుప్తాకు అవార్డు రావడం పట్ల పలువురు భారతీయ నటులు ఆనందం వ్యక్తం చేశారు.



Praneeth
PBR-PRANAV
IXORA
Address of the Elite
JNTU HYDERNAGAR
TS RERA : P02200006908
2, 2.5, 3 & 3.5 BHK ULTRA LUXURIOUS APARTMENTS
80999 72972 | www.praneeth.com
Location : 111, Kukatpally, Srinivas Colony, Jai Bharat Nagar, Industrial Estate, Nizampet, Hyderabad, Telangana 500090
Praneeth
G R O U P
Trust Inbuilt

ASBL LOFT

# WHY GACHIBOWLI?

STARTING AT
₹1.86 Cr

## Hyd property market sees 11% increase in demand as per 2023 data








Growing IT hub in Gachibowli fuels employment growth, driving demand for residential housing.

## Property rates in Gachibowli show a significant rise recently, good for resale and rental opportunities






080 471 09111
https://asbl.in/loft TS RERA: P02400006761


'CHERRY-ON-THE-TOP'
AMENITIES
EVERYTHING AT YOUR DOORSTEP FOR MAXIMUM CONVENIENCE
ASBL
LOFT
Co-Working Spaces
For an effortless WFH experience so that you never lack productivity again
Guest Experience
Grand arrival in the luxurious lobby, spacious banquet hall and exceptional guest rooms
Practical Amenities
To make daily chores easier, we have a supermarket, salon, ATM, locker facilities and many more such amenities
Scan for Website
080 471 09111
https://asbl.in/loft
TS RERA: P02400006761